

## హలో బీసీ... చలో కామారెడ్డి

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు
- సెప్టెంబర్ 15న కామారెడ్డి బీసీ బహిరంగ సభను సక్సెస్ చేయాలి

4

ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 12-09-2025 పేజీలు : 9

# జాగృతి పేరుతో కవిత రాజకీయం



హైదరాబాద్, సెప్టెంబర్ 11 : భారత రాష్ట్రసమితి(బీఆర్ఎస్)పై సంచలన తిరుగుబాటు చేసి.. పార్టీ సస్పెండ్‌కు గురైన కల్వకుంట్ల కవిత ఇప్పుడు తన స్వచ్ఛంద సంస్థ జాగృతి పేరుతో రాజకీయం చేయాలని భావిస్తోంది. అయితే ఈ ఆలోచనలను కూడా ఆదిలోనే తుంచేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. శత్రుశేషం ఉండొద్దన్న కారణంతో తన తోడబుట్టిన చెల్లెలు కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కఠిన వైఖరి అవలంబిస్తున్నారుద. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సీఎం కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు సంతోష్‌కుమార్‌పై కవిత అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో వెంటనే ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ చర్య కేవలం కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికే కాక, ఆమె పార్టీలోని ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో జరిగినట్లు కనిపిస్తోంది. కేటీఆర్, తన తండ్రి కేసీఆర్‌తో కలిసి ఎర్రవలి ఫామ్ హౌస్‌లో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత, కవిత రాజకీయ కదలికలను అడ్డుకోవడానికి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం.తెలంగాణ జాగృతి సంస్థ, కవిత రాజకీయ గుర్తింపుకు ప్రధాన ఆధారంగా ఉంది. అయితే, కేటీఆర్ ఈ సంస్థను కవిత చేతిలో నుంచి లాగేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, జాగృతి స్థాపనలో కీలక పాత్ర పోషించిన రాజీవ్ సాగర్, రాజారాం యాదవ్, మఠం బిక్షపతి వంటి నేతలను కేటీఆర్ రంగంలోకి దింపారు. ఈ నేతలు హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో కవితపై తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ సాగర్, జాగృతి సంస్థలో కవితకు ఎలాంటి హక్కు లేదని, సంస్థ బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఏర్పడిందని, దాని నిర్వహణకు తమకే అర్హత ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కేటీఆర్ ఆధ్వర్యంలో జాగృతిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగమని స్పష్టమవుతోంది.కవిత బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన వెంటనే జాగృతిలో చీలిక రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికి జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ఒక కీలక అడుగుగా కనిపిస్తోంది. ఈ చీలిక జాగృతి సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. కేటీఆర్ చర్యలు, బీఆర్ఎస్‌లో తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి, కవిత రాజకీయ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తున్నాయి. జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా, కవిత రాజకీయ గుర్తింపును బలహీనపరచడం కేటీఆర్ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని రాజీవ్ సాగర్ వంటి నేతలు చెప్పడం, కేటీఆర్ వ్యూహంలో కేసీఆర్ మద్దతు ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. ఈ నేపథ్యంలో, కేటీఆర్ చర్యలు బీఆర్ఎస్‌లో రాజకీయ నియంత్రణను తన చేతిలో ఉంచుకోవడానికి ఒక బలమైన ప్రయత్నంగా కనిపిస్తున్నాయి



## ప్రతి ఒక్కదరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించాలి

- పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర

3 లో..

## మేనత్తను గొడ్డలితో నరికి చంపిన అల్లుడు



వెంకటాపురం సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వి.ఆర్.కె పురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది.మేనత్త పై మేనల్లుడు దాడి చేసి హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

2 లో..

# అన్నారంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ.

కాళేశ్వరం, సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి):మండలంలోని అన్నారం గ్రామంలో కొత్త గామంజూరైనా 85రేషన్ కార్డులను అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్ రమా శేఖర్ రెడ్డి లు గురువారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు పేద వర్గాల ప్రజలను పట్టించున్న పాపాన పోలేదని. ప్రజా ప్రభుత్వం లోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన మాట ప్రకారం ఆడబిడ్డ లకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, అభయహస్తం రేషన్ సన్నబియ్యం కొత్త రేషన్ కార్డులు,మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలులబ్ది పొందాలంటే రేషన్ కార్డు తప్పని సారిగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమం లో రత్న మొండయ్య, శేఖర్ రెడ్డి, కిరణ్, తిరుపతి, నారాయణ. గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

### గ్రామగ్రామాన జరుపాలి: సిపిఎం పిలుపు

నర్సంపేట/ప్రజాజ్యోతి:నర్సంపేట మండల కమిటి సమావేశం ఈరోజు నర్సంపేట పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కామ్రేడ్ కత్తి కట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొరబోయిన కుమార స్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో నాటి నైజాం సర్కారును వారి తాబేదారులైన గ్రామాలలోని దొరలు, భూస్వాములు, దేశ్ముకులను, రజాకార్లను తరిమికొట్టి తెలంగాన ప్రాంతంలో 10వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాట గొప్పదనమని ఆ పోరాటాన్ని ఈ మధ్యకాలంలో ఆ పోరాటం తో సంబంధం లేని బిజెపి, ఆ పోరాటం హిందూ ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే విధంగా చరిత్రను వక్రీకరిస్తు ఆ పోరాటాన్ని తక్కువచేసి,మాట్లాడుతున్న దని ప్రభుత్వము నైజాం అయినప్పటికీ గ్రామాల్లో ప్రజలను పీడించింది దొరలు దేశ్ముకులు హిందువులే అనిఅన్నారు.ఆ పోరాటంలో కుల మతాలకతీతంగా పేద ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడారని అన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ మతోన్మదన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో పార్టీ మండల కమిటి సభ్యులు అన్వర్, పెండ్యాల సారయ్య, రాజులపటి సురయ్య, జినుకల చంద్ర మౌళి, వనచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక లారీలవల్ల పొంగి పోతున్న కల్వర్టులు

### - కల్వర్టుల వద్ద ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలి

### - సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు

వెంకటాపురం సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అధికలోడుతో నడుస్తున్న ఇసుక లారీల కారణంగా ఏజెన్సీ రోడ్లు ధ్వంసం అవ్వడమే కాకుండా కలవర్టులు,బ్రిడ్జిలు ధ్వంసం అవుతున్నాయని సిపిఐ(ఎం)మండల కార్యదర్శి గ్యానం వాసు అన్నారు.గురువారం మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలోని గుడిగుట్టల సమీపంలో కుంగిపోయిన కల్వర్టును సిపిఎం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికలోడుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీలవల్ల గతంలో ఎదిర సమీపంలోని చల్లవాగుపై వున్నబ్రిడ్జి కుంగిపోయి.భద్రాచలం-వెంకటాపురం రాకపోకలు స్తంభించాయి.ఇప్పుడు రామచద్రపురం సమీపంలో వున్న కల్వర్ట్ కూలిపోయే ప్రమాదం వుంది.ఇసుక లారీల రవాణా కోసం అప్రూచ్ రోడ్డు ఏర్పాటు చెయాలి.లేకపోతే ఇసుక లారీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.



# స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) : జనగామ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆదేశానుసారం గురువారం జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పోలీసు శాఖ వారు సంయుక్తంగా జనగామ పట్టణంలోని స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 3 టీం లు గా ఏర్పడి 7 స్కానింగ్ సెంటర్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. న్యూ విజయ స్కానింగ్ అండ్ డయాగ్నొస్టిక్ సెంటర్, జనని స్కానింగ్ అండ్ డయాగ్నొస్టిక్ సెంటర్, లక్ష్మి స్కాన్ సెంటర్, లోటస్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్, సురక్ష మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ సత్య స్కానింగ్ సెంటర్, శ్రీ వెంకటేశ్వరా స్కానింగ్ సెంటర్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ ప్రకారం అనుమతులు తీసుకున్నారా, వాటి అనుమతుల వాలిడిటిని విచారణ చేయడం జరిగినది. రిజిస్ట్రేషన్ సమయములో అనుమతి పొందిన రేడియాలజిస్ట్ ప్రస్తుతము ఆ స్కానింగ్ సెంటర్ లో పనిచేస్తున్నారా, పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ లింగ నిర్ధారణ కి సంబందించిన సైన్ బోర్డు లు, స్కానింగ్ యంత్రముల వివరములు, ధరల పట్టిక ప్రదర్శించబడినాయా లేదా అని తనిఖీ చేసారు. గర్భిణీ స్త్రీలను స్కానింగ్ చేసేటపుడు పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ ప్రకారం వారి వివరాలతో, అంగీకార పత్రాలను, పూర్తి చేయవలసిన ఫామ్ ఎఫ్ లను, రేడియాలజిస్ట్ సంతకాలను తనిఖీ చేయడం జరిగింది. డయాగ్నొస్టిక్ సెంటర్ లలో అర్హత కలిగిన సిబ్బంది పనిచేస్తున్నారా లేదా అని తెలుసుకోవడం జరిగింది. స్కానింగ్ సెంటర్ లలో జరుగుతున్న లోపాలను స్కానింగ్ సెంటర్ ల యాజమాన్యాలకు నోటీసు లు ఇచ్చి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ తనిఖీలపై జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ కు పూర్తి నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గల 28 స్కానింగ్ సెంటర్ లలో గురువారం 7 స్కానింగ్ సెంటర్



లను తనిఖీ చేయడం జరిగిందని. ఈ రకమైన తనిఖీలు ఇక ముందు కూడా ప్రతి నెల జరుపబడునని. ప్రతి స్కానింగ్ సెంటర్ ల యజమానులు పీసీ అండ్ పిఎన్ డిటి యాక్ట్ నియమ నిభంధనలు ప్రకారం రేడియాలజిస్ట్, స్కానింగ్ యంత్రాలలో మార్పులు చేర్పులు జరిగినట్లయితే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో తప్పక నమోదు చేసుకోవలెనని. ఫామ్ ఎఫ్ లు ప్రతి నెల 5 వ తారీకు లోపల ఆన్లైన్ నమోదు చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో సమర్పించాలని, పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ నియమ నిభందనలు ఉల్లగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోనుచూ, జరిమానాలు కూడా విధించి పోలీస్ కేసులు నమోదు చేయబడునని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మల్లికార్జునరావు తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, రాజమహేంద్ర నాయక్ డిసిపి, పండరి చేతన్ నితిన్ ఐపిఎస్, ఏఎస్ పి, ప్రోగ్రాం అధికారులు డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్, పి.దామోదర్ రెడ్డి సిఐ, బి.రాజేష్, చెన్నకేశవులు, నరసయ్య ఎస్సై లు, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## భూభారతి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) : భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామ, జాతీయ కుటుంబ లబ్ది పథకం, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తులపై అదనపు కలెక్టర్ బెన్షా లోమ్, ఆర్డీఓ లు గోపిరామ్, వెంకన్నల తో కలిసి తహసీల్దార్ లతో సమీక్షించారు. భూ భారతి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించడంలో తహసీల్దార్ ల సందేహాలను నివృత్తి పరుస్తూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. సర్వేయర్లు, గ్రామపంచాయతీ అధికారుల సేవలను వినియోగించుకొని సత్వరమే పరిష్కరించాలన్నారు. శిక్షణ పొందిన సర్వేయర్లను క్షేత్ర స్థాయి పర్యవేక్షణకు తీసుకెళ్లాలని, కార్యాలయాలలో దరఖాస్తుల పరిశీలన లకు ఉపయోగించాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులతో పనులు తీసుకోవాలన్నారు. సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాతీయ కుటుంబ లబ్దిదారుల పథకం అమలుకు లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. యూరియా పంపిణీ సక్రమంగా జరిగే విధంగా విస్తృతంగా తనిఖీలు చేయాలని, రైతులకు ఇబ్బందులు



కలుగకుండా చూడాలన్నారు. రికార్డ్ లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. యూరియా స్టాకు, గోడౌన్ లో నిల్వ, విక్రయించిన వివరాలు, కొనుగోలు చేసిన రైతుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేశారా లేదా అన్నది సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, కలక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, తహసీల్దార్ లు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మేనత్తను గొడ్డలితో నరికి చంపిన అల్లుడు

వెంకటాపురం సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వి.ఆర్.కె పురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది.మేనత్త పై మేనల్లుడు దాడి చేసి హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు పత్రికలకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.వి.ఆర్.కే పురం గ్రామానికి చెందిన కొండ గొర్ల ఎల్లమ్మ(65)ను తన మేనల్లుడు అయిన కొండగొర్ల విజయ్(29)అనే వ్యక్తి తాగుడుకు బానిసై గ్రామంలో జులాయిగా తిరుగుతుండేవాడు.మద్యం తాగడానికి డబ్బుల కోసం మృతురాలి దగ్గర ఉన్న బంగారం కావాలని పలుమార్లు



అడగగా,ఆమె ఇవ్వకపోవడంతో గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఎల్లమ్మ కూరగాయలు కొనడానికి ఇప్పలగూడెం గ్రామంలోని కిరాణా షాప్ కి వెళ్తుండగా మద్యం మత్తులో ఆమెపై గొడ్డలితో విచక్షణ రహితంగా నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనపై మృతురాలి చెల్లి అయిన బాడిశ దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తరిగొప్పులలో స్నేహబంధం మహత్యం ఆపదలో అండగా నిలిచిన 2009-10 పదవ తరగతి స్నేహితులు

**తరిగొప్పుల సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన యాటెల్లి ఇస్సాక్ మృతివార్త తెలిసి, ఆయన కుమార్తె యాటెల్లి సుజాత స్నేహితులు (2009–2010) బ్యాచ్ హృదయపూర్వకంగా స్పందించారు. “ఆపదలో స్నేహితుల ఆధ్వర్యంలో ముందుకు వచ్చి కుటుంబానికి అండగా నిలుస్తూ, ?10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల అశ్విని, ఎదునూరి కర్ణాకర్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితులు మాట్లాడుతూ %-% “స్నేహం అనేది పుస్తకాలతో ముగిసే బంధం కాదు, కష్టకాలంలో అండగా నిలిచే అప్రతిహత శక్తి” అని భావోద్వేగంగా పేర్కొన్నారు. చివరగా, స్థానికులు ఈ సందర్భంగా మాట్లాడుతూ %-% “ఇలాంటి మానవత్వమే సమాజానికి ఆదర్శం, స్నేహానికి అర్థం” అని ప్రశంసించారు.



## ప్రతి ఒక్కదరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించాలి

**--పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి**

**-సాదాబైనామా దరఖాస్తులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూరికార్డులు ప్రామాణికంగా రూపొందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సూచించారు. గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి సాదా బైనామాల దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, భూ పరమైన వివాదాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన సాదాబైనామకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని, అందులో ఎన్ని నోటీసులు జనరేట్ చేసిసర్వే ప్రక్రియ పూర్తి చేశారు. ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి, పెండింగ్ కి గల కారణాలను కలెక్టర్ ఆన్ని మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓ లాగిన్ లో ఉన్న విరాసత్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, పేరు, సర్ నెమ్ తదితర పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్ష పాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని, అదేవిధంగా భూ భారతి అప్లికేషన్‌లో నమోదు అవుతున్న సాదా బైనామాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, గ్రీవెన్స్ దరఖాస్తులు వాటి పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని బాధితుల ధర్నాకు సిపిఎం మద్దతు

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలోని 400 సర్వే నెంబర్ ఇళ్ల స్థలాల భూమిలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయ్యి పునాది లెవెల్ పూర్తి చేసిన గాజుల అంజలికి ఇందిరమ్మ ఇల్లు బిల్లు విడుదల చేయాలని అలాగే ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎల్ఆర్ఎస్ కట్టిన బాధిత ప్లాట్ ఓనర్లకు ఎల్ఆర్ఎస్ అప్రూవల్ పోస్టింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని బాధితులు మున్సిపల్ కార్యాలయం ముందు చేపడుతున్న ధర్నాకు సిపిఎం మద్దతు తెలియజేసింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో జనగామ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎండి ఇబ్రహీం భూమిని ప్లాట్లు చేసి విక్రయించగా పేదలు, రిక్షా కార్మికులు, హమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గుమస్తాలు, ఒంటరి మహిళలు, ప్రైవేటు గుమస్తాలు, చిన్న సన్నకారు రైతులు ప్లాట్లు కొనుక్కున్నారని, ఎవరి ప్లాట్ లో వారు కబ్జా కూడా కలిగి ఉన్నారని, కానీ ధర్మ కృష్ణారెడ్డి అనే భూస్వామి 383 సర్వే నెంబర్లు పట్టా కలిగి ఉండి అక్రమంగా 400 సర్వే నెంబర్ పట్టాలోకి చొరబడి పేదలని ఇబ్బంది పెడుతున్నాడని ఈ విషయం 2024 సంవత్సరంలో జనగామ డిఐ సర్వే నిర్వహించి బార్డర్ గెట్టు నిర్ణయించడం కూడా జరిగిందని, కానీ మున్సిపల్ అధికారులను తప్పుదారి పట్టించి కృష్ణారెడ్డి పేదలను ఇబ్బంది పెడుతున్నాడని అన్నారు. 400 సర్వే నెంబర్ పై ఎలాంటి కోర్టు ఆర్డర్ కేసులు కూడా లేవు కాని అవినీతికి పాల్పడిన మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ధర్మ కృష్ణారెడ్డికి వత్తాసు పలుకుతూ పేదల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణం పేదలకు న్యాయం చేయాలని ఎవరి ప్లాట్లలో వారు ఇల్లు కట్టుకుంటే వాళ్లకు సహకరించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్, భూక్య చందు నాయక్, సీనియర్ నాయకులు రమావత్ నిత్య నాయక్, పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్, పందిళ్ళ కళ్యాణి కళ్యాణం లింగం మంగ వీరయ్య పల్లెర్ల లలిత, పట్టణ నాయకులు పంతం సాయి ప్రసాద్, ముదినేపల్లి నితిన్, కోయల్ కార్ శ్రీనివాస్ బాధితులు గాజుల అంజలి, బంద్రు సత్తయ్య, ఎండ్రు మహదేవ్, కడకంచి స్వామి, బొల్లు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాంపురం గ్రామంలో వైద్య శిబిరం

**- వాగుదాటి వైద్య సేవలు అందించిన సిబ్బంది**

**- వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపిన డాక్టర్ భాస్కర్**





**వెంకటాపురం సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)** :ములుగు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు గురువారం వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మాతా శిశువు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో వాగులు దాటి మండలంలోని తిప్పాపురం, సీతారాంపురం గిరిజన గ్రామాలలో ఇంటింటి మలేరియా సర్వే నిర్వహించారు. జ్వర పీడితులను గుర్తించి రక్తపూత సేకరణ ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు చేశారు. సీతారాంపురం గ్రామస్తులు తాగుతున్న పురాతన బావిలోని బురద రంగుగా మారిన నీటిని పరీక్షించి చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇళ్లల్లో గోళాలు, డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని పారబోసి డ్రై డే ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం గ్రామంలోవైద్యశిబిరంఏర్పాటుచేసిగర్భవతులను, మధుమేహగ్రస్తులను, వివిధ వ్యాధుల రోగులను పరీక్షించి అందుకు సంబంధించిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు రావాలని కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని తాగాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మోహన్, ఏఎన్ఎం వెంకటరమణ, ఆశా కార్యకర్తలు నాగమణి సమ్మక్క పాల్గొనడం జరిగింది.

## తోటి ఆటో డ్రైవర్ ను ఆదుకున్న ఆటో యూనియన్ సభ్యులు



**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 11ః** తోటి ఆటో డ్రైవర్ తండ్రి మృతి చెందడంతో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కొత్తపల్లి గోరి మండలంలోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ సభ్యులు కొండ రాజేశ్వర్ తండ్రి ధర్మయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గురువారం ఆటో యూనియన్ నాయకులు పరామర్శించారు. ఆటో యూనియన్ లోని తోటి డ్రైవర్లు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి మేమున్నామనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, క్యాషియర్ మార్క కమలాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట తుది దశ పనులు వేగంగా చేపట్టాలి



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** బతుకమ్మ కుంట తుది దశ పనులు వేగంగా చేపట్టాలని, పార్క్ అందంగా ఉండాలని, అందమైన పూల మొక్కలు నాటాలని, చెత్త చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అతను కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో అందమైన రంగులతో ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్ లను సెక్షన్ల వారీగా జిల్లా అధికారులతో, ఇంజనీరింగ్ అధికారులతో వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలించారు. వాచ్ టవర్స్, ఐ లవ్ జనగామ బ్యూటీఫికేషన్ పనులను పరిశీలించారు. చిల్డ్రన్ పార్క్ ను సందర్శిస్తూ పనులను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. లైటింగ్ పనులను,పార్కులో ఏర్పాటు చేయనున్న మొక్కలపై సంబంధిత శాఖ అధికారితో మాట్లాడుతూ పార్క్ ను అందంగా తీర్చిదిద్దాలన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తేవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు తదితరులు ఉన్నారు.

# వ్యాక్సినేషన్ పై సమీక్ష నిర్వహించిన డిఎం అండ్ హెచ్ ఓ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అధ్యక్షతనలో నగరంలోని డిఎంహెచ్వో కార్యాలయంలో గురువారం వ్యాక్సినేషన్ పై శిక్షణ మరియు సిబ్బందితో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ గర్భవతులకి చిన్నపిల్లలకి ఇచ్చే టీకాల వివరాల గురించి మెడికల్ ఆఫీసర్లకు మరియు సూపర్వైజర్లకి శిక్షణ ద్వారా రొటీన్ ఇమ్యునైజేషన్ లో భాగంగా చిన్నపిల్లలకి గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రతి బుధవారము, ప్రతి శనివారము వ్యాధి నిరోధక టీకాలు ఇస్తారు. ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఎలా ఇవ్వాలి అనేది దానిపై అవగాహన కల్పించారు. వ్యాక్సిన్ తీసుకున్న వారి పూర్తి వివరాలు యు -విన్ అనే వెబ్ పోర్టల్ లో ఎలా నమోదు చేయాలని తెలిపారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత వచ్చే దుష్పరిమాణాలు (ఏఈఎఫ్ఐ) ప్రతికూల పరిస్థితులు వస్తే ఎవరిని సంప్రదించాలి, ఎలా రిపోర్ట్ చేయాలి అనే దాని పైన వివరిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. వ్యాక్సిన్ ల సరఫరాల నిల్వ గురించి ప్రత్యేకంగా రూపొందించిన ఈ విన్ అనే పోర్టల్ పైన కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీకి అప్పుడే పుట్టిన బిడ్డల నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు ఇవ్వవలసిన వ్యాక్సిన్లను నిర్దేశించిన సమయములోపల అందించి వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, హెపటైటిస్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి కాబట్టి మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో నిరంతరము మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును పాటిస్తూ వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఎవరికి ఎలాంటి లీవులు మంజూరు చేయబడదని ఎవరైనా అతిక్రమిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య ,డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హలో బీసీ... చలో కామారెడ్డి

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు**

**- సెప్టెంబర్ 15న కామారెడ్డి బీసీ బహిరంగ సభను సక్సెస్ చేయాలి**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు అలాగే బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని, అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని... టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్టు చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను బీసీల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని సమావేశంలో మంత్రులంతా సమిష్టిగా అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సాధించామని వివరించారు. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవలంభించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు.

# ‘రాజీ’ మార్గమే.. రాజమార్గం

**- మట్వాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13వ తేదీన అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు మట్వాడ సిఐ ఎన్ కరుణాకర్ రావు గురువారం ఒక ప్రకటనలోతెలిపారు. భూవివాదాలు,వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్తి తగాదాలు మరియుఅన్ని రకాల రాజీ పడదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు ఇరు వర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకొని తమ కేసులకు సత్వర పరిష్కారం పొందగలరలని కోరారు.

# దివ్యాంగుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** ఎనేబుల్ ఇండియా సహకారంతో పీస్ ఫర్ ఆల్ నేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల కొరకై కే సాల్మన్ రాజు అధ్యక్షతన నగరంలోని ఖాజీపేటలో ఒక ప్రత్యేకమైన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనేబుల్ ఇండియా రీజినల్ డైరెక్టర్ జోసెఫ్, తెలంగాణ స్టేట్ మేనేజర్ మల్లికార్జున్, ఏపీ స్టేట్ మేనేజర్ శామ్యూల్ సుమిత్ హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సీజో జోసెఫ్ మాట్లాడుతూ ఎనేబుల్ ఇండియా గత 25 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా దివ్యాంగుల అవసరాలను తీర్చే వనరులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని సమకూర్చి వారికి కావలసిన అవసరాలను తీరుస్తూ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధికి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నది. దీంట్లో భాగంగా వరంగల్ లో కూడా దివ్యాంగులకు స్వయం ఉపాధి మరియు బహుళ జాతి పరిశ్రమలలో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వ సంస్థలను అనుసంధానం చేస్తూ గ్రామీణ స్థాయి దివ్యాంగులకు గౌరవంగా జీవించే విధంగా ప్రయత్నాలు జరిపిస్తామని అన్ని రకాల సమాచారాన్ని అందించే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎనేబుల్ ఇండియా ప్రతినిధులు కొత్త మనోహర్, చిన్న హసన్పర్తి ఆర్ఎస్ఈటిఐ ఫ్యాకల్టీ కిషోర్, దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, సత్యనారాయణ, గట్టు నవీన్ మరియు సుమారు 50 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 ( ప్రజాజ్యోతి) :** పెండింగ్ లో ఉన్న 8500 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం కలెక్టరేట్ ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని , పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు, విడుదల చేయకపోవడంతో వారు చదువులకు దూరమవుతున్నారని. పై తరగతిలకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళన గురవుతున్నారని అన్నారు. విద్యార్థులు, ఇబ్బందులు పడతా ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను, పట్టించుకోకుండా విద్యార్థి, వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుందని. వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, వంశీ, సాయి చరణ్, రాహుల్ దుర్గ ప్రసాద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

## ట్రాక్టర్ యజమానులు సమయపాలన పాటించాలి ఎస్సై సుధాకర్



**టేకుమట్ల సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని కుందనపల్లి గ్రామంలోని వాగు నుండి బుధవారం అర్ధ రాత్రి ఒంటి గంటసమయంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకలోడుతో వెళుతున్న ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది తో పట్టుకున్నామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. పట్టుబడిన రెండు ట్రాక్టర్ల యజమానులైన గజ్జి కుమార్,బండి రఘు అను వారిపై కేసు నమోదు చేయడమైనది.అదే విధంగా వావిలాలకు పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్న మహేందర్,సురేందర్ రెడ్డి అను వ్యక్తుల ట్రాక్టర్లను సీజ్ చేసి కేసునమోదుచేయడమైనది ట్రాక్టర్ యజమానులు సమయపాలన పాటించాలని ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే లబ్ధిదారులకు సరఫరా చేయాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు అని ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని తహసిల్దార్ కు వినతి




**వాజేడు, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఆదివాసి ఐక్యవేదిక నాయకులైన ఏఎన్ఎస్ మండల అధ్యక్షుడు మొడెం నాగరాజు, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు బోదెబొయిన సురేష్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు చేప లక్ష్మణరావు ల ఆధ్వర్యంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని తహసిల్దార్ శ్రీనివాస్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎస్ మండల అధ్యక్షుడు మొడెం నాగరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా లంబాడీలు చొరబడి ఆదివాసుల చట్టాలకి లంబాడీలు తూట్లు పొడుస్తున్నారని, అప్పుడున్న ప్రభుత్వంలో ఎటువంటి ఆధారాలు లేకుండా లంబాడీలు తాత్కాలికంగా ఓటు బ్యాంక్ రాజకీయం కోసం ఎస్టీలుగా చెప్పుకుంటూ ఏజెన్సీ ప్రాంతాల్లో కొనసాగుతున్నారని, వీరిని వెంటనే డీ నోటిఫై ట్రైబల్ గా గుర్తించాలని(ఎస్టీ జాబితా నుండి తొలగించాలని) తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశామని, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంతవరకు పూర్తిస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని, భవిష్యత్ ప్రణాళిక వేసుకొని ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని, ఈ ఉద్యమంలో ప్రతి పల్లెలోని ఆదివాసి ప్రజలు, నిరుద్యోగ యువత, ఆదివాసి ప్రజాప్రతినిధులు చైతన్యమై ముందుకు వచ్చి ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత కార్తీక్, తోరెం సంతోష్, ఎర్రం హరినాథ్, వాసం సంతోష్ కుమార్, మడే రవి, సంద్ర సోమరాజు, పీసా చట్టం వాజేడు మండల అధ్యక్షుడు ఇండ్ల సమయ్య, తల్లడి నాన్నబాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయండి

## – హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** వంగర గ్రామంలో పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రంలో ఫోటో గ్యాలరీ, సిసి రోడ్ నిర్మాణ పనులు, ల్యాండ్ స్కేపింగ్ పనులు, ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి పర్యాటకశాఖ డిఈ ధనరాజ్, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు తప్పనిసరిగా శనివారం నాటికి పూర్తి కావాలన్నారు. మిగిలిన పనులలో ఫర్నిచర్, గ్లాస్ ఫిక్సింగ్, పెయింటింగ్, ప్లాంటేషన్, తదితర పనులు వేగంగా శనివారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పర్యాటకశాఖ ఏటీవో సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ.



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ,వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి,డైరెక్టర్ లను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రైతు ప్రయోజనాలే ప్రధానంగా పనిచేయడంతో పాటు 24 గంటలు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి పలు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగవైకల్యం ఆటను ఆపలేదు.. పారా త్రో బాల్ క్రీడాకారుడికి ఆర్థిక ఇబ్బందులు

## శ్రీలంకకు వెళ్లాలంటే దాతల సహాయం అవసరం




**నెక్కొండ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**అంగవైకల్యం ఉన్నా ఆ యువకుడిలో ప్రతిభకు ఏ లోటూ లేదు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన మాంకాల రాజశేఖర్, పారా త్రో బాల్ క్రీడలో తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన ఈ యువకుడు, ఇటీవల తమిళనాడులో జరిగిన నాలుగో జాతీయ పారా త్రో బాల్ ఛాంపియన్షిప్ 2025లో బెస్ట్ ప్లేయర్ గా నిలిచి తన సత్తా చాటాడు. అతని ప్రతిభకు మెచ్చి, డిసెంబర్ నెలలో శ్రీలంక దేశంలో నిర్వహించే మొదటి సౌత్ ఏషియన్ పారా త్రో బాల్ ఛాంపియన్షిప్ కోసం ఎంపిక చేశారు. అయితే, శ్రీలంక వెళ్లేందుకు సుమారు రూ. 1,09,000 ఖర్చవుతుందని తెలిపాడు. ఈ మొత్తం భరించలేని పరిస్థితుల్లో ఉన్న రాజశేఖర్, దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేస్తే దేశానికి, తన గ్రామానికి పేరు తీసుకొస్తానని రాజశేఖర్ కోరుతున్నాడు. ఆర్థిక సహాయం చేయాలనుకునే దాతలు 9652178012 నంబరుకు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా సహాయం అందించవచ్చని ఆయన అభ్యర్థించారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శుల నియామకం



**మహాముత్తారం,సెప్టెంబర్11. ప్రజాజ్యోతి:** జిల్లా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మరియు నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మహాముత్తారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోన్నుట్లు బిజెపి మండల అధ్యక్షుడు పూర్ణ చందర్ తెలిపారు.. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్.రఫీ జాడి రమేష్ పర్శవేని మహేష్ మానేటి శేఖర్ లను నియమించినట్లు మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 11:**జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు కార్మికుల సంక్షేమ పథకాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం జరిగింది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు దారిపల్లి చంద్రం నేతృత్వంలో అన్ని జిల్లాలలో నిర్వహించిన సభలు సమావేశాలు ర్యాలీలు రాస్తారోకులు వృధా కాలేదని పోరాటాల ఫలితంగానేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కీలకమైన నాలుగు పథకాలను రెండింతలు చేసినట్లు తెలిపారు ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షలకు సాధారణ మరణ పరిహారం ఒక లక్ష 30 వేల నుండి రెండు లక్షల 30 వేల రూపాయలకు శాశ్వత అంగవైకల్యం పరిహారం 2 లక్షల నుండి 5 లక్షలకు పార్షిక అంగవైకల్యం పరిహారం రెండు లక్షల నుండి 3 లక్షలకు పెంపు చేసిన విషయాన్ని వివరించారు ఇది మొదటి అడిగే అవుతుందని కార్మికులకు శాశ్వత కార్డులు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ ఒక లక్ష రూపాయల లోన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా భూపాలపల్లి రాష్ట్ర నాయకులు కొండపర్తి ఇస్తారు జయశంకర్ జిల్లా ఇన్చార్జి ఇటుకలు రమేష్ భూపాలపల్లి మండల అధ్యక్షుడు ఎంజాల రమేష్ కూనారపు కుమార్ కుంచాల సుబ్బారావు బుర్కుల శంకర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలపై మహిళలు ముందుకు రావాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్డిఓ మేన శ్రీను**



**హసన్‌పర్తి, సెప్టెంబర్-11(ప్రజాజ్యోతి):**
మహిళలు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించి నగదు రహిత వ్యవస్థపై దృష్టి సారించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్డిఓ మేన శ్రీను పిలుపునిచ్చారు. గురువారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ భవనంలో శాంతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, మండల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “మహిళా సంఘాల బ్యాంకు రుణాలు, ఆర్థిక లావాదేవీలు నగదు రహితంగా సాగేందుకు డిజిటల్ అక్షరాస్యత అత్యంత అవసరం. ఈ దిశగా గ్రామ సంఘాల ప్రతినిధులు, మండల సిబ్బందికి మూడురోజుల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశాం” అన్నారు. హసన్‌పర్తి మండలాన్ని జిల్లా వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ శిక్షణలో సిఆర్పీలు ఆర్థిక అక్షరాస్యత, యూపీఐ ద్వారా డిజిటల్ లావాదేవీల నిర్వహణపై విపులంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ బొజ్జ వెంకటేశ్వర్లు, ఎల్‌డిఎం, బ్యాంకు లింకేజీ డిపిఎం అనిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల స్వప్న, ఏపిఎం దాసరి నారాయణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దుర్గం అనురాధ, నరహరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, వివోఏలు హాజరయ్యారు.

## ములుగులో ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం

**- అటవీ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**

**- 66 మందితో రక్తదానం.. రక్తదానం చేసిన డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలోని అటవీ శాఖములుగుజిల్లా కార్యాలయంలో గురువారం సెప్టెంబర్ 11 అటవీ అమర వీరుల దినోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆధ్వర్యంలో మెగారక్తదానశిబిరంనిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 66మంది అటవీశాఖ ఉద్యోగులు (ములుగు నుండి 35 మంది, ఏటూరునాగారం నుండి 31 మంది)అటవీ రక్షణలో ప్రాణాలను త్యాగం చేసిన అటవీశాఖ సైనికుల కోసం రక్తదానంతో నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా అటవీశాఖ జిల్లా అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ..అటవీశాఖ సిబ్బంది ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటారని,చెట్లు, అడవులు,వన్యప్రాణులను రక్షించడంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అటవీశాఖ వీరులను గౌరవిస్తారని తెలిపారు. ఇది కేవలం జ్ఞాపకార్థమే కాదని, ప్రకృతిని కాపాడటం మన ఉమ్మడి బాధ్యత అని గుర్తు చేస్తుందని అన్నారు. దీని విజయం అడవుల కీలక పాత్రగురించి ప్రజలకు అవగాహన పెంచడం, అటవీ పరిరక్షణ ప్రయత్నాలలో పాల్గొనడాన్ని ప్రేరేపించడం, ఆరోగ్యశాఖ సహాయంతో ములుగు జిల్లాలో రక్తదాన శిబిరం వంటి కార్యకలాపాల ద్వారా పచ్చదనం,స్థిరమైన భవిష్యత్తు కోసం పని చేయడానికి భవిష్యత్ తరాలను ప్రేరేపించడంలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,ములుగు రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ లు ప్రత్యేకంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని వెంకన్న జాతర లో అభివృద్ధి పనులు ప్రారంభం



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 11:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు తిరుమలగిరి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ. 2 కోట్లతో స్వామివారి కొండపైకి ఎక్కే భక్తుల కోసం మెట్ల వెడల్పు,కోనేరు,నీటి గుండం లను వెడల్పు చేసే అభివృద్ధి పనుల పై శంకుస్థాపనలు చేసినట్లు ఆ పనులను గురువారం నుండి కాంట్రాక్టర్లతో పనులు చేస్తున్నట్లు విజేందర్ తెలిపారు. ముందుగా స్వామి వద్ద కు వెళ్లే దారి మెట్ల ను వెడల్పు కార్యక్రమాన్ని చేసేట్టుగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారు లక్కం రాములు,సూర బాపురావు,నాయకులు పల్నాటి శ్రీను,సిద్ధ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య మృతి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**హసన్ పర్తి, సెప్టెంబర్-11(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం 65వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ చుంచు రవి తండ్రి రామచంద్రయ్య (72) అనారోగ్యంతో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలిసి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం రామచంద్రయ్య నివాసానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజినీకుమార్ మాట్లాడుతూ, రామచంద్రయ్య గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన సద్గుణశీలి అని, ఆయన మృతి గ్రామానికి పెద్ద నష్టం అని అన్నారు. గ్రామ అధ్యక్షుడు మేకల సుదన్, డి.బి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు రాజేందర్, పార్టీ నాయకులు నాగరాజు, హైమద్ అన్న తదితరులు రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు. రామచంద్రయ్య అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం గ్రామ శ్మశానవాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై రామచంద్రయ్యకు అంజలి ఘటించారు.

# జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలి

**జె వి వి మండలకన్వీనర్ నర్సింగ్**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని జెవివిమండల కన్వీనర్ నర్సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోజన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సైన్స్ ఉద్యమం లో వివిధ వర్గాల ప్రజలు మేధావులు, అధికారులు, పోలీసులు, డాక్టర్స్, లాయర్స్, టీచర్స్, విద్యార్థులు, యువజనులు, మహిళలు, కార్మికులు, ప్రజా ప్రతి నిధులు అందరిని లో సభ్యులుగా చేర్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జె వి వి వాలంటీర్స్ మండల కేంద్రం లో ఉన్న ఫ్రొబెల్ హై స్కూల్ ను సందర్శించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ జన విజ్ఞాన వేదిక ను ఉద్దేశించి మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ , చెకుముకి బాలల సైన్స్ మాస పత్రిక ప్రశ్నించే తత్త్వం, సమాజం పట్ల బాధ్యత ను, దేశాన్ని ప్రపంచంలో విజ్ఞాన, ఆర్థిక, సామాజిక రంగంలో తోడు పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లోఅంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు, వాలంటీర్ శనిగరపు రాజేందర్ వివిధ స్కూల్స్, కాలేజీ ల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, లెక్చరర్స్, ఉపాధ్యాయినిలు , ఉపాధ్యాయులు జగన్, శంకర్, యాదగిరి వాలెంటీర్స్ శంకర్,, చందు,హరి ప్రసాద్, వేణు, నితీష్,,దేవేందర్, పాల్గొన్నారు.

# నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

**పిడి బాలకృష్ణ**

**మండలంలో హరితవనాల పరిశీలన**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** నాటిన మొక్కలను రక్షణ కల్పించి సంరక్షించాలని పిడి బాలకృష్ణ అన్నారు. గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని ఫారెస్ట్ లో నాటిన హరితవనాలను గురువారం డిఆర్డిఓ పిడి బాలకృష్ణ పరిశీలించారు. మైలారం గాంధీనగర్. చెల్పూర్. పరశురాంపల్లి. గ్రామాల్లో హరితవనాలలో మొక్కలు నాటామని ఆ మొక్కలను పశువులు తినకుండా రక్షణ కల్పించి వాటిని కాపాడాలన్నారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో మంజూరైన పెట్రోల్ బంక్ కోసం స్థలాన్ని పరిశీలించారు. మహిళల అభివృద్ధి కోసం మండలానికి పెట్రోల్ బంక్ మంజూరు అయిందని. దాని స్థల పరిశీలన అనంతరం మహిళా సంఘానికి కేటాయించి పెట్రోల్ బంకును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులు మీదుగా నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపివో రాజు. టి ఏ. సంపత్. ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నర్మెట్ట, జనగామ, హుస్నాబాద్ వైపులుగా ప్రయాణించే వాహనదారులు గమనించండి

**నర్మెట సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**గానుగపాడు బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున, వర్షాల కారణంగా తాత్కాలిక రోడ్డు మరమ్మత్తు జరుగుతోంది. సిఐ అబ్బయ్య తెలిపారు, వర్షాకాలంలో రోడ్డు మెల్లగా, జాగ్రత్తగా, భద్రతా మార్గాలను ఎంచుకుని మాత్రమే ప్రయాణించాలి. భారీ వాహనాలు, స్కూల్ బస్సులు, ఇతర వాహనదారులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించి ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని %జ×% అబ్బయ్య నేతృత్వంలో నర్మెట్ట పోలీస్ విజ్ఞప్తి వాహనాదరులు జాగ్రత్త లు పాటించాలి అని తెలిపారు.



# విశ్వబ్రాహ్మణ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో వివిధ మండలాల విశ్వబ్రాహ్మణ కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, దానికి పాలక మండలి నియమించాలని విశ్వకర్మ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మల ఐదు వృత్తులను కుటీర పరిశ్రమలుగా గుర్తించి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఐదు చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించడంతో పాటు, 50 సంవత్సరాలు పైబడిన విశ్వకర్మలకు పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న జరిగే విశ్వకర్మల యజ్ఞానికి ప్రత్యేక నిధులు కేటాయించాలనీ, గత సంవత్సరం విడుదల చేసిన నిధులు అన్యాక్రాంతానికి గురైనందున తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ పట్ల విశ్వకర్మలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరి రమేష్, కందుకూరు రాజన్న, భీమదేవరపల్లి అధ్యక్షులు వనపర్తి రాజకుమార్, కలకోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా హసన్ పర్తి మండల పర్యటన

**హసన్ పర్తి, సెప్టెంబర్-11(ప్రజాజ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో ఈ రోజు మండల పరిధిలోని పలు గ్రామాలను పర్యటించారు. ఈ సందర్భంగా బైరన్‌పల్లి (హెచ్‌సీఎన్ తండా, సీతానగరం), సిద్దాపూర్, మల్లారెడ్డిపల్లి (కొత్తపల్లి, అర్వపల్లి) గ్రామాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు, మండల ప్రభారి బన్న ప్రభాకర్ హాజరై ఎంపీటీసీ ఆశావాహుల పేర్లను సేకరించారు. పార్టీ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో మంచి మెజార్టీతో విజయాన్ని సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లగొండ ప్రభాకర్ రెడ్డి, నాయకులు గుర్రాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, సీనియర్ నాయకులు బొల్లా అంకుష్, ఆళ్ల నరేష్, పబ్బరాజు, కోట సురేందర్ రెడ్డి, కోట లక్ష్మారెడ్డి, గుల్లపల్లి రాజు, మేడిపల్లి శ్రీకాంత్ పటేల్, మొడం రమేష్, రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, తాండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్మెట కెవిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సారీ పంక్షన్ లో గంగం నర్సింహా రెడ్డి ఆశీర్వాదం

**నర్మెట సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** నర్మెట మండల ఈరోజు కెఎస్అర్ ఫంక్షన్ హాల్‌లో ఎనగందుల శీను రాధిక దంపతుల కూతురు సారీ ఫంక్షన్ ఘనంగా నిర్వహించబడింది. జనగామ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ చైర్మన్ నక్కల గట్టయ్య యాదవ్,గోరంతల వీరన్న గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, ముక్కెర రాజేష్ యాదవ్, మూడికే నరసింహులు, కాసాని ఆంజనేయులు, కూరపాటి శీను మహేశ్వరం రాధాకృష్ణ, ప్రజ్ఞాపురం రాజేష్, ప్రజ్ఞాపురం శ్రీను, ప్రజ్ఞాపురం శేఖర్, ఆనందాసు రవి, ఎనగందుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# టూర్ ప్యాకేజీల కొరకు యాత్రా దానం - బస్సును బహుమతిగా ఇవ్వండి

**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** అదనపు ఆదాయాన్ని గడించేందుకు తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ టూర్ ప్యాకేజీల కొరకు "యాత్రా దానం – బస్సును బహుమతిగా ఇవ్వండి" – ఒక ప్రత్యేక కార్యాచరణ పథకం రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. 2025 జూన్ 27వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ అంతటా "టూర్ ప్యాకేజి" అనే కొత్త పథకాన్ని ప్రారంభించి అరుణాచలం, శ్రీశైలం, యాదగిరిగుట్ట/స్వర్ణగిరి, వరంగల్, కాళేశ్వరం, అనంతగిరి, కొమురవెల్లి. ద్వారక తిరుమల / అన్నవరం, వేములవాడ మొదలైన ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు అన్ని డిపోల నుండి ప్రతి వారం టూర్ ప్యాకేజీలు చేపట్టి క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నా యన్నారు. టూర్ ప్యాకేజీలను మెరుగుపరచడానికి దోహదపడే, "యాత్రా దానం – బస్సు ప్రయాణాన్ని బహుమతిగా ఇవ్వండి" అనే కొత్త పథకాన్ని సంస్థ ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిలో సొంత కుటుంబ సభ్యులు, బంధువులు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐ లు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు. కుటుంబాలు లేదా వ్యక్తుల స్పాన్సర్‌షిప్‌తో అర్హులైన సంఘాలకు బస్సు ప్రయాణం ఏర్పాటు చేయబడుతుందన్నారు. ఈ పర్యటనలతో తీర్థయాత్రలు, విహారయాత్రలు, ప్రత్యేక వినోద ప్రయోజనాల కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ప్రియమైనవారి స్మారక దినాలు, ఇతర వ్యక్తిగతంగా ముఖ్యమైన సంఘటనల వేడుకలు, జ్ఞాపకార్థం కొరకు అంకితం చేయవచ్చునన్నారు. "యాత్రా దానం గిఫ్ట్ ఎ బస్ ట్రావెల్ స్కీమ్" అనేది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన ఒక వినూత్న ప్రజా సంక్షేమ కార్యక్రమం అని, ఇది వ్యక్తులు, కుటుంబాలు, కార్పొరేట్ సంస్థలు, సంస్థలు, ఎన్ఆర్ఐ లు, సంఘాలు, ఉమ్మడి కుటుంబాలు, ఎన్జిఓ లు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, ఏదైనా ఇతర చెల్లుబాటు అయ్యే చట్టబద్ధమైన సంస్థలు, ధార్మిక సంస్థలకు అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, విభిన్న వైకల్యం ఉన్న సమూహాలు, ఇతర అర్హత కలిగిన సంఘాలు, వారి స్వంత బంధువులకు రవాణా సేవలను స్పాన్సర్ చేయడానికి అనుమతిస్తుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, ఎస్. స్వాతి, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), డి. హుస్సేన్, ఆఫీస్ సూపరింటెండెంట్, వై. యాదమణి రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పల్లెలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా

**-రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్న**

**-ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.గణపురం మండలం రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

**- ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లతో పిల్లల వ్యక్తిగత అభివృద్ధి**

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**మంథని, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని, చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మంథని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ మంచు లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా పిల్లల వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఎదగడంతోపాటు రాణించడానికి వీలవుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ముందుకు వస్తున్న మంచు లక్ష్మి, టీచ్ ఫర్చేంజ్ ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ మంథనిలో 6 తరగతి గదులను డిజిటల్ సౌకర్యాలతో అమర్చామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 51 క్లాస్‌రూమ్స్‌ను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో సంస్థను స్థాపించామని, భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో విస్తరించేలా కృషి చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు ఈ సౌకర్యాలను వినియోగించి పిల్లల్లో మార్పు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలిసి మంథనిలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించే ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తుల కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంథని, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో ఎంపికైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్‌డిఓ సురేష్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, తహసిల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ శశికళ, ప్రజాప్రతినిధులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఈద్లాపూర్ ఓదెల మండలంలోని షానకొండ పల్లె గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున పరామర్శించి సంతాపం విలవిచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి బద్రి సందీప్ ఉన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేసిన వ్యక్తిపై కేసు నమోదు,రిమాండ్

**అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**ఎస్సై ఉపేంద్ర చారి**



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు గురువారం తన సిబ్బందితో కలిసి బద్దెనపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బద్దెనపల్లి నుండి తంగళ్ళపల్లి కి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ టీఎస్ 04 ఎఫ్ డీ 4762 పట్టుకొని తనిఖీ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అయిన తాళ్లకొండ నరేంద్రబాబు ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలించడంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నరేంద్రబాబు ను రిమాండ్ కు తరలించగా, సిరిసిల్ల కోర్టు నేరస్తుని కి జ్యుడిషియల్ రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. తంగళ్ళపల్లి మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ స్పష్టం చేశారు.

## వానరానికి అంత్యక్రియలు చేసిన బిజెపి నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 11**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వానరం కరెంట్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి గురువారం రోజున చెందింది. స్పందించిన బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి వానరానికి అంత్యక్రియలు చేపట్టారు ఈ కార్యక్రమంలో పని నరేష్ తదితరులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్ ఎస్ హెచ్ఓగా కోత్వాల్ రమేష్



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి:** కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా డీఎస్పీ కోత్వాల్ రమేష్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఈ పదవిలో ఉన్న డీఎస్పీ వరాల నరసింహారెడ్డి హైదరాబాద్ సిసిఎస్ కి బదిలీ కావడంతో, ఆసిఫాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌లో డీఎస్పీగా పనిచేసిన కోత్వాల్ రమేష్ కరీంనగర్‌కు నియమించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, డీఎస్పీ కోత్వాల్ రమేష్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఇతర ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు,కోత్వాల్ రమేష్ 1996 బ్యాచ్‌కు చెందిన సబ్ఇన్‌స్పెక్టర్ అధికారి. పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, విశేషమైన అనుభవాన్ని సంపాదించారు.కరీంనగర్‌లో సైబర్ నేరాల నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.